

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శిని కలిసిన అశోక్ నగర్ సభ్యులు

**కామారెడ్డి, జూన్ 29 :**

టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని పట్టణంలోని 17 వ వార్డు అశోక్ నగర్ సభ్యులు, ఆంజనేయ గుడి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీలోని పలు సమస్యలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి టెంపుల్ అధ్యక్షులు, చుక్క రావు, స్నేహపురి కాలనీ అధ్యక్షులు, రమేష్, ప్రగతి నగర్ అధ్యక్షులు ప్రభాకర్, కాలనీ కుటుంబ సభ్యులు, శశిధర్, వినోద్ రెడ్డి, ప్రవీణ్, చిన్న రాజిరెడ్డి, పెద్ద రాజిరెడ్డి, కే రవి, శ్రీధర్ రావు, మాజీ కౌన్సిలర్ జూలరి సుధాకర్. తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

**కామారె, జూన్ 29 :**

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సోమవారం రాజంపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పర్యటించనున్నారు. ఆయన పర్యటనలో రాజంపేట పొందుర్తి, తలమడ్ల, శివాయిపల్లి, పెద్దపల్లి, ఆరేపల్లి, ఆరేపల్లి తండా గ్రామాలను సందర్శిస్తారు. ఈ సందర్భంగా పలు కుల సంఘాల భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగనున్నాయి. ఎమ్మెల్యే పర్యటన విజయవంతం కావాలని బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు ఐక్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. సంపత్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన వసతులు కల్పించేందుకు ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారు. ప్రతి కార్యకర్త, ప్రతి కుల సంఘ నాయకుడు సమన్వయం సాధించి పర్యటనను సఫలీకరించాలి, అని తెలిపారు. పాల్గొననున్న గ్రామస్థులు, నాయకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లను కొనసాగిస్తున్నారు. పర్యటన సందర్భంగా అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారం పై స్థానికులతో ఎమ్మెల్యే చర్చించే అవకాశం ఉందని సమాచారం.



## మంత్రులను కలిసిన వినయ్ రెడ్డి

**ఆర్మూర్, జూన్ 29:**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం రోజు ఆర్అండ్బి అతిధి గృహంలో గౌరవనీయులైన నిజామాబాదు జిల్లా ఇంచార్జ్ మంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు ధనసరి సీతక్క,ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు,ని జిల్లా కి విచ్చేసిన సందర్భంగా వారిని కలిసి నియోజకవర్గ సమస్యలు గురించి చర్చించి, అభివృద్ధి పనులకి నిధులు కేటాయించాలని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, మంత్రులను కోరడం జరిగిందన్నారు.



## ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం

**ఆర్మూర్ , జూన్ 29 :**

ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని క్షత్రియ భవన్ లో గురువులైన క్షత్రియ ముద్దుబిడ్డ ధోండి శ్యామల, గత 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలిగా ఎంతో శ్రమించి, అకుంఠిత దీక్షతో తన వృత్తిని నిర్వహించి, ఎంతో మంది విద్యార్థిని విద్యార్థుల జీవితాలలో వెలుగులను నింపి, తన వృత్తికే వెన్నెతెచ్చి, ఆదర్శంగా నిలిచి, పి.జి.హెచ్.యం.గా మంథని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదివి విరమణ తీసుకొన్న శుభ సందర్భములో వారికి జిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హృదయపూర్వక ఆత్మీయ శుభాకాంక్షలు తెలియచేసి వారికి ఘనంగా శాలువ, మెమొంటోతో సన్మానించారు.



## ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

**నిజామాబాద్ , జూన్ 29 :**

నిజామాబాద్ జిల్లా ఆలిండియా బంజారా సేవా సంఘం నిజామాబాద్ జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ కేతావత్ యాదగిరి నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ మాజీ అధ్యక్షులు అమర్ సింగ్ తిలవత్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రనాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ మోహన్ సింగ్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తారాచంద్ నాయక్,నిజామాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు చంద్రు నాయక్ ఎన్నికల్లో పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా నూతన అధ్యక్షులుగా మూడ్ బాబు రామ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా కొర్ర గంగాధర్ నాయక్,కోశాధికారిగా దియావత్ శంకర్ నాయక్, ఉపాధ్యక్షులుగా మోహన్ నాయక్, చందర్ నాయక్,కేతావత్ ప్రకాష్ నాయక్,మూడ్ తారాచంద్, మలవత్ రాములు నాయక్, జిల్లా కార్యదర్శిలుగా బాదావత్ బలరాం నాయక్,జరుపల భీమ్లా నాయక్, జాదవ్ గణేష్ నాయక్,జిల్లా సంయుక్త కార్యదర్శిగా బానోత్ జీవన్, మాలవత్ రమేష్ నాయక్, ధరం సోద్ మోహన్ నాయక్,జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శిగా అడ్వైజర్ సంగు నాయక్, సోషల్ మీడియా ఇంచార్జ్ కేతావత్ సురేష్ నాయక్,లు ఎన్నికయ్యారని కన్వినర్ కేతావత్ యాదగిరి నాయక్ తెలిపారు.



# ముగిసిన క్రికెట్ టోర్నమెంటు

- **విజేత ఆర్మూర్ సైదాబాద్ స్ట్రైకర్స్ క్రికెట్ టీం**



**ఆర్మూర్, జూన్ 29 :**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ లో ముగిసిన ఫాల్కన్ సీజన్ ఫోర్ క్రికెట్ టోర్నమెంటు. దుద్గాం క్రికెట్ టీం వర్సెస్ ఆర్మూర్ సైదాబాద్ స్ట్రైకర్స్ క్రికెట్ టీంల మధ్య హోరాహోరీగా సాగిన ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో విన్నర్స్ గా ఆర్మూర్ సైదాబాద్ స్ట్రైకర్స్ క్రికెట్ టీం నిలిచింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రైనీ ఎస్సై కిరణ్ పాల్, ఎంఐఎం ప్రెసిడెంట్ జహీర్ అహ్మద్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ షేక్ మున్ను, సీనియర్ పాత్రికేయలు పింజ సుదర్శన్, రవి కాక కార్ కన్సల్టెన్సీ, హైదర్ బాయ్, ముక్తియర్, యాసీన్ హోటల్ ఎండీ. హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ క్రికెట్ టోర్నమెంటు ను ఆర్గనైజర్లు గా మహమ్మద్ అమీర్ అఫ్గాన్, అతావుల జాగిర్దర్, మొహ మ్మద్ అష్రాఫ్, నిహాన్ తార, షేక్ హాజం, ఈ ప్రీమియర్ లీగ్స్ లో మొత్తం 12 టీమ్స్ పాల్గొనగా ప్రతి టీమ్ ఐదు మ్యాచ్లు అడిగా ఈ రోజు ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో విన్నర్స్ గా ఆర్మూర్ సైదాబాద్ స్ట్రైకర్స్ విజయం సాధించింది.

# నూతన ఆలయ కమిటీ ఎన్నిక

**ఆర్మూర్, జూన్ 29 :**

ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల శ్రీ భక్తాంజనేయ ఆలయంలో ఆదివారం రోజు ఆలయ కమిటీ ఎన్నికలను గౌరవ అధ్యక్షుడు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ లింగ గౌడ్, ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన కమిటీని కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా రామోజి దశరథ్, ప్రధాన కార్యదర్శిగా కురికెల్లి ఆత్మచరన్, కోశాధికారిగా డీకొండ కిషన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు లింగ గౌడ్ మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కమిటీకి సహాయ సహకారాలు అందిస్తానని కాలనీ అభివృద్ధయే ధ్యేయమని అన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు దశరథ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కాలనీ వాసులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీని కాలనీ సభ్యులను అందరినీ కలుపుకొని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో లింబాద్రి గౌడ్, పూజ నరేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సీపీఐ నాయకుల హౌస్ అరెస్ట్

**నిజామాబాద్ జూన్ 29 :**



కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నిజామాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో వామపక్ష నేతలు సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, ఐఎఫ్ టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం శివ కుమార్ లను నిన్న రాత్రి నుండి హౌస్ అరెస్ట్ చేసి ఎటు వెళ్లకుండా నిర్బంధం విధించారు. మళ్ళీ ఆదివారం ఉదయమే 4th టౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు. అమిత్ షా సభ అయ్యేంతవరకు పోలీస్ ల అదుపులో ఉండాలనటం మానవ హక్కులను ఉల్లంఘించడం అవుతుంది అని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య గారు అన్నారు. మోడీ, అమిత్ షా లకు ప్రజా ఉద్యమకారులంటే అంత భయం ఎందుకు అని ప్రశ్నించారు. పసుపు బోర్డును ఇప్పటికే ప్రారంభించినప్పటి మళ్ళీ మళ్ళీ ప్రారంభించడం అంటే రాజకీయ లబ్ది పై ఉన్న ఆరాటం తప్ప బోర్డు రైతులకు ఏవిధంగా ఉపయోగం, పసుపు పండించిన దానికి గిట్టుబాటు ధర, మద్దతు ధరలు ఏవిధంగా ఉండాలి అనే విదివిధానాలు నేటికి రూపొందించ లేదని విమర్శించారు. రైతు పెట్టుబడి ఖర్చుల లెక్కింపు, పసుపులో నూతన వంగడాల ఆవిష్కరణలు , కనీస మద్దతు ధరలు (MSP) రైతుకు అందేలా చూడాలని ఆవైపున కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉండాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరల (MSP) చట్టం తీసుకువస్తాం అని ఢిల్లీ రైతాంగం ఉద్యమం సందర్భంగా దేశ ప్రధాని మీడియా ముఖంగా హామీ ఇచ్చిన నేటికి దాన్ని తీసుకురాక పోగా, కార్పోరేట్ కంపెనీలకు వ్యవసాయ రంగం అప్పజెప్పడానికి ఇంకా కుట్రలు చేస్తూనే ఉన్నారని దుయ్య బట్టరు. దేశ ప్రజల సహజ సంపద కార్పోరేట్ కంపెనీలకు అప్పజెప్పటం కోసం ఆపరేషన్ కాగార్ పేరుతో అమాయకులైన ఆదివాసీ మహిళలను చంపుతున్నారని అన్నారు. అడవిని అంటిపెట్టుకుని వ్యవసాయం చేస్తున్న రైతులను అక్కడి నుండి ఖాళీ చేయడానికి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ప్రస్తుతం దేశ వ్యాప్తంగా పండిస్తున్న పంటలకు పెట్టుబడి పెట్టిన ఖర్చులు కూడా దక్కే పరిస్థితులు లేవన్నారు. అందుకే కనీస మద్దతు ధరల చట్టం చేయమని కోరుతున్నమని అన్నారు.

## వాలీబాల్ వేసవి శిక్షణ ముగింపు

**శెనార్తి మీడియా, రామడుగు, :**

రామడుగు మండల కేంద్రంలో నెల రోజుల నుంచి జరుగుతున్న వాలీబాల్ వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మండల వాలీబాల్ శిక్షకుడు సుంకె ఆశాలు నెలరోజుల నుంచి వాలీబాల్ క్రీడాకారులకు మెలకువలు నేర్పిస్తూ నిత్యం ఉదయం, సాయంత్రం వేళ గుడ్డు, పాలు, పౌష్టికాహారాన్ని అందించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి పలువురు దాతలుగా నిలిచి మానవతను చాటుకున్నారు. కరీంనగర్ పట్టణంలోని ఆక్సిజన్ సెంటర్ నిర్వాహకుడు నరేష్ క్రీడాకారులకు 40 టీ షర్టులను ఉచితంగా పంపిణీ చేశారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సీనియర్ క్రీడాకారులు శిక్షణ క్రీడాకారులకు అల్పాహారం అందించారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు సయ్యద్ బర్కత్ అలీ, పంజాల శ్రీనివాస్, తోట కృష్ణ, బాసరవేణి తిరుపతి, బాసరవేణి లక్ష్మణ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.



## జెండా ఆవిష్కరణకు గద్దెలు సిద్ధం చేయాలి

**చేగుంట, జూన్ 29:**

మెదక్ జిల్లా చేగుంట మండలంలోని పలు గ్రామాలను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ కమిటీలు సందర్శించాయి. ఈ సంద ర్భంగా ఇబ్రహీంపూర్, పులిమామిడి, కిస్టాపూర్, బోనాల కొండాపూర్, కరీంనగర్, రాంపూర్, గొల్లపల్లి, మకరాజుపేట, పెద్ద శివునూర్, చిన్న శివన్నూర్ గ్రామాల్లోని కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులను కలిసి జెండా గద్దెల ఏర్పాట్లను పరిశీలించారు.జూలై 7వ తేదీ ఉదయం 8 గంటలకల్లా జెండా ఆవిష్కరణకు గద్దెలను సిద్ధం చేయాలని, ఇప్పటికే నిర్మించిన గద్దెలకు తెలుపు రంగు పూయాలని సూచించారు. ఆ రోజు ఆల్ పార్టీ నాయకులను ఆహ్వానించి, వర్గీకరణ అమలులో సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ అదే విధంగా సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రామస్వామి, వివిధ గ్రామాల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో శ్యామల ఘనపాటి

**ఆర్మూర్, జూన్ 29 :**

ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించినప్పటి నుంచి నిక్కచ్చిగా వ్యవహరించి ఎందరో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని క్షత్రియ కళ్యాణ మండపంలో ఆదివారం మంథని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయురా లు దొండి శ్యామల, పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తిలో శ్యామల, సుదీర్ఘకాలం పనిచేసి పదవి విరమణ పొందుతు న్నారన్నారు. జిల్లాలోని ప్రధానోపాధ్యాయులలో నిక్కచ్చిగా వ్యవహరించే శ్యామల ఎక్కడ పని చేసిన అందరి మన్ననలు పొందారన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులతో సైతం కఠినంగా వ్యవహరించి విద్యార్థులకు చదువు చెప్పించేవా రని చెప్పారు. ఇలాంటి ప్రధానోపాధ్యాయురాలు ఉండడం మనకందరికీ గర్వకారణం అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని చెప్పారు. పదవీ విరమణ తర్వాత సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలన్నారు. మంథని పాఠశాలలో విధులు నిర్వహిస్తూ అందరి భాగస్వామ్యంతో మంచి పేరు సంపాదించార న్నారు. ఈ



సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న శ్యామల, మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు భర్త, కుటుంబ సభ్యులు, బంధువులు, ఉపాధ్యాయుల సహకారంతో నిక్కచ్చిగా వ్యవహరించి పని చేశానన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్షత్రియ సమాజ్ అధ్యక్షులు రెడ్డి ప్రకాష్ ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందు తున్న శ్యామలకు పూలమా లలు, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. మండల స్థాయి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామమందిర్ 1993-94 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, స్నేహితులు, బంధు వులు వారిని సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ రాష్ట్ర కార్య నిర్వాహణ కార్యదర్శి కాందేశ్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు పడాల్ గణేష్, పండిత్ ప్రేమ్, పి ఆర్టీయు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, పరీక్షల విభాగం చైర్మన్ సీతయ్య, సంయుక్త కార్యదర్శి బాదాం రాజేందర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చక్రధర్ స్వామి, మాజీ కౌన్సిలర్ సంగీత ఖాందేశ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు, పీఆర్టీయు నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు